క్లుప్తంగా

రేపు ఎంబీయూ వార్షికోత్సవం

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం ఎంబీయూ 31వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ సారథి శుక్రవారం తెలిపారు. ఇందులో ఏపీసీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం, దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

23న టూరిస్టు బస్టాండ్ వేలం

తిరుచానూరు(చంద్రగిరి): 2023–24 ఆర్థిక సంవత్సరానికి తిరుచానూరు గ్రామ పంచాయతీ ప్రైవేటు టూరిస్టు బస్టాండ్, షాపింగ్ కాంప్లెక్సు గదులకు ఈ నెల 23న వేలం పాటలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీల్డ్ టెండర్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. సాయంత్రం 3 గంటలకు వేలం పాట ఉంటుందని పేర్కొన్నారు.

అమ్మవారి సేవలో ప్రముఖులు

తిరుచానూరు(చంద్రగిరి): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని శుక్రవారం మహారాష్ట్ర మాజీ సీఎం శివాజీరావు పాటిల్, వెస్ట్ బెంగాల్ ఎలక్షన్ కమిషనర్ సౌరభ్ కెఆర్ రాయ్ వేర్వేరుగా దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు

సరైన జీవన శైలితో సంపూర్ణ ఆరోగ్యం

రామచంద్రాపురం: సరైన జీవన శైలితో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని మోడల్ రూరల్ హెల్త్ సెంటర్ డాక్టర్లు సందీప్, ప్రసాద్ తెలిపారు. మండలంలోని అనుప్పల్లిలో శుక్రవారం పద్మావతి మహిళా వర్సిటీ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగంగా గ్రామస్తులకు ఆహారపు అలవాట్లు, జీవన శైలిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హోమ్ సైన్స్ విభాగం డాక్టర్లు మాధవి, నిహారిక పాల్గొన్నారు.

వేడుకగా అష్టోత్తర శత దీర్ఘ సుమంగళి వ్రతం



అష్టోత్తర శత దీర్ఘ సుమంగళి వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

తిరుపతి కల్చరల్: వేశాలమ్మ ఆలయంలో శుక్రవారం అష్టోత్తర శత దీర్ఘ సుమంగళి వ్రతం వేడుకగా నిర్వహించారు. ఇందులో తిరుపతి, తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి సుమారు 500 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ అష్టోత్తర శత దీర్ఘ సుమంగళి వ్రతం శాస్త్రోక్తంగా చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విజయ్‌కుమార్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీ, కన్నయ్య, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటి పన్నుపై వడ్డీ మినహాయింపు

తిరుపతి తుడా: ఇళ్లు, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మినహాయింపు ఇస్తున్నట్టు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ఈ నెల 31లోపు ఇంటి, ఖాళీ స్థలాల పన్ను, అరియర్, డిమాండ్‌ను ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తిరుపతి నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ముందస్తు పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

తిరుపతి అర్బన్: బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయలక్ష్మి, ఏపీ బాలల హక్కుల పరిరక్షణ సభ్యురాలు లక్ష్మీదేవితో కలిసి మాదకద్రవ్యాల నివారణ, మానవ అక్రమ రవాణా నిరోధానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఫోక్సో, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ డి.ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

తిరుపతి తుడా: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి వుండాలని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ తెలిపారు. స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా మహిళలపై లైంగిక వేధింపులపై సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళల సంరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఉద్యోగినుల రక్షణ, భద్రతకు యాజమాన్యమే బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులకు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. బయోకెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలోనూ మహిళా దినోత్సవం నిర్వహించారు. న్యాయవాది మమత, డాక్టర్లు ప్రతిభ, ఎంఎం సుచిత్ర పాల్గొన్నారు.



లగేజీ కేంద్రంలో భక్తులను అదుపు చేస్తున్న సిబ్బంది



తిరుపతిలోని అలిపిరి లగేజీ కేంద్రం వద్ద క్యూలో ఉన్న భక్తులు

పోటెత్తిన భక్తులు

వెంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన తిరుమలకు వెళుతున్నారు. ఈ క్రమంలో తిరుపతిలోని అలిపిరి మెట్ల మార్గం వద్ద వున్న లగేజీ కౌంటర్‌లో లగేజీని డిపాజిట్ చేయడానికి రావడంతో రద్దీ నెలకొంది. క్యూలైన్లల్లో లగేజీలతో భక్తులు పడిగాపులు కాశారు. సిబ్బంది కౌంటర్లు తెరవడంతో ఒక్క సారిగా కేంద్రంలోకి ఎగబడ్డారు. గేట్లను సైతం లెక్క చేయకుండా దూసుకెళ్లారు. వారిని అదుపు చేసేందుకు విజిలెన్స్ సిబ్బంది నానా తిప్పలు పడ్డారు. మరోవైపు నడక దారిలో భక్తులు మొదటి మెట్టు వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుని తిరుమలకు పయనమయ్యారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



లగేజీని డిపాజిట్ చేసేందుకు వెళుతున్న భక్తులు



లగేజీతో నిండిపోయిన కేంద్రం

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

తిరుపతి తుడా: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. ఆమె శుక్రవారం ఏర్పేడు మండలం చిందేపల్లి జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో తమ ప్లాట్లను, ఇళ్ల నిర్మాణాలను పరిశీలించుకునేందుకు వచ్చే లబ్ధిదారులకు లేఅవుట్లలో సిబ్బంది అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఒక్కో లేఅవుట్‌లో ఒక్కో రూమ్ తీసుకుని సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు.



ఇళ్ల నిర్మాణాలపై ఆదేశాలు ఇస్తున్న కమిషనర్ అనుపమ అంజలి

ఇప్పటికే పూర్తయిన ఇళ్లకు పెయింటింగ్ పనులు చేపట్టనున్నట్టు వెల్లడించారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, హౌసింగ్ డీఈలు మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి తనిఖీ

చంద్రగిరి: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని శుక్రవారం కాయకల్ప బృందం తనిఖీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రులను తనిఖీ చేయడం ద్వారా మెరుగైన నిర్వహణ కలిగిన వాటిని ఎంపిక చేసి ఆర్థికంగా తోడ్పాటు అందజేయడంతోపాటు సర్టిఫికెట్ అందజేస్తారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు. శానిటేషన్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ హైజిన్ వంటి అంశాలను అధికారులు పరిశీలించినట్టు పేర్కొన్నారు. ఈ క్రమంలో కన్సల్టెంట్ ఎస్‌సీడీ ఏపీ శ్రీనివాసులు పలు అంశాలపై ఆరా తీయంతో పాటు



ఏరియా ఆస్పత్రిలో తనిఖీ చేస్తున్న అధికారులు

సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌ఓ, ఆర్‌బీఎస్‌కె సిబ్బంది, హెడ్‌నర్సు కళావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతిలో మోస్తరు వర్షం





వర్షపు నీటిలో వెళుతున్న వాహనదారులు, తిరుమలలో ఆలయం ఎదుట వర్షంలో తడుస్తున్న భక్తులు

తిరుపతి తుడా: తిరుపతి నగరంలో శుక్రవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో మోస్తరు వర్షం పడింది. వడగండ్లు కూడా పడ్డాయి. దీంతో నగరం తడిసి ముద్దయింది. కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు కొంత ఉపశమన పొందారు. లీలా మహల్ సర్కిల్, ఎయిర్ బైపాస్ రోడ్, మధురా నగర్, చేపల మార్కెట్ రోడ్ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపై ప్రవహించింది.

తిరుమలలో

తిరుమల: అల్పపీడన ద్రోణి ప్రభావంతో శుక్రవారం రాత్రి తిరుమలలో వర్షం కురిసింది. దీంతో శ్రీవారి భక్తులు తడిసి ముద్దయ్యారు. వేసవి నేపథ్యంలో వర్షం కురవడంతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డికి అభినందనలు

తిరుపతి ఎడ్యుకేషన్: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని శుక్రవారం తిరుపతిలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో పలువురు ప్రైవేటు పాఠశాలల అధినేతలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.విశ్వనాథరెడ్డి, విశ్వచందన్, వెంకటేశ్వర్లు, జయచంద్రారెడ్డి, వెంకటరమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుబ్రమణ్యంరాజు, ఓంప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న పాఠశాలల అధినేతలు

ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు

తిరుపతి తుడా: నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని మేయర్ శిరీష ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆమె శుక్రవారం అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ వినాయక సాగర్, శ్రీనివాస సేతు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ డీఈ మోహన్ పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న మేయర్

అన్నమాచార్యలో ఎకో లూషన్ క్లబ్ ప్రారంభం

తిరుపతి ఎడ్యుకేషన్: కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీ ద్వారా ఎకో లూషన్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రీన్ కాన్సెప్ట్‌తో కూడిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో వివిధ ఎలక్ట్రిక్ బైక్‌లు, సైకిళ్లను ప్రదర్శించారు. ఫైనలియర్ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు పెట్ బాటిళ్లతో నిర్మించిన ట్రీ బెంచ్, గ్రామీణ నీటి నిర్వహణను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎస్.మునిలక్ష్మి మాట్లాడుతూ ఈ ఎకో క్లబ్ ద్వారా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.నాదమునిరెడ్డి, ప్రొఫెసర్ జె.గురుజవహర్, కె.రమ్య, కె.సుమవల్లి, అనిల్ పాల్గొన్నారు.



అన్నమాచార్యలో ఎకో లూషన్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

టెక్నాలజీపై దృష్టి సారించాలి

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంజినీరింగ్ విద్యార్థులు అకడమిక్ సిలబస్‌తో పాటు నూతన టెక్నాలజీపై దృష్టి సారించాలని ఐఐటీ ప్రొఫెసర్ వై.కాళిదాసు పిలుపునిచ్చారు. కరకంబాడీ రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆవిష్కార్–2023 పేరుతో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఇందులో వివిధ కళాశాలల విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శన ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో పోటీ పడేందుకు చదువు ఒక్కటే సరిపోదన్నారు. చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.జయచంద్ర, కన్వీనర్ ఎం.హేమలత పాల్గొన్నారు.



ఐఐటీ ప్రొఫెసర్‌ను సత్కరిస్తున్న కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు భాష్యం విద్యార్థిని

తిరుపతి ఎడ్యుకేషన్: రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు తిరుపతిలోని భాష్యం పాఠశాల 9వ తరగతి విద్యార్థిని వేదికాకృష్ణ లింగినేని ఎంపికైంది. ఆమె గైడ్ టీచర్ భానుచంద్రప్రసాద్ మార్గదర్శకత్వంలో తక్కువ కాలుష్యంతో ప్రకృతి వనరులను వినియోగించుకునేలా స్కిల్ ఇండియా–మల్టీపర్పస్ స్టవ్ నమూనాను రూపొందించింది. గత ఏడాది నవంబరులో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనక్‌లో ఈ నమూనా రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినిని భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్‌రావు, ప్రిన్సిపాల్ నారాయణస్వామి, హెచ్ఎం మనీలాంజలి అభినందించారు.



స్కిల్ ఇండియా–మల్టీపర్పస్ స్టవ్ నమూనాతో విద్యార్థిని వేదికాకృష్ణ లింగినేని

ఓట్ల కోసమే కులాల మధ్య చిచ్చు





మాట్లాడుతున్న ఎస్‌కె.బాబు, దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, కాపు నేత రంగూన్ శంకర్

తిరుపతి మంగళం: ఓట్ల కోసం కులాల మధ్య చిచ్చు రేపుతున్న టీడీపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని తిరుపతి కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌కె.బాబు హెచ్చరించారు. ఆయన శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన చిన్న ఘర్షణను టీడీపీ నాయకులు కులాల చిచ్చుగా మార్చి రాజకీయ లబ్ధిపొందాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తన మాటలను వక్రీకరించి కాపులు, యాదవ కులస్తులను తిట్టానని చెప్పడం బాధాకరమన్నారు. తాను అన్ని కులాల వారిని తన కుటుంబ సభ్యుల్లాగే చూస్తానని పేర్కొన్నారు. తాను కులాల పేరు పెట్టి ఎక్కడా దూషించలేదని, అలా ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే అందరూ క్షమించాలని కోరారు. సమావేశంలో టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసుయాదవ్, జేసీఎస్ అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, నాయకులు దొడ్డారెడ్డి మురళీరెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, చైతన్యయాదవ్, పండు, పసుపులేటి సురేష్ పాల్గొన్నారు.

దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డిపై అభాండాలు టీడీపీ కుట్రే

ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి లేనిపోని అభాండాలు వేసేందుకు టీడీపీ కుట్ర పన్నిందని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ తెలిపారు. ఆయన శుక్రవారం తిరుపతి పెద్దకాపువీధిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. కులాల మధ్య చిచ్చు రేపాలని ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, జేసీఎస్ అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, యువ కాపునాడు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సురేష్, మద్దలి శేఖర్ రాయల్, ముద్ర ప్రసాద్, సూరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

ఎన్నికల్లో లబ్ధికోసమే..

తిరుపతి కల్చరల్: ఓట్ల కోసం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో కులాల మధ్యచిచ్చు రేపడం తగదని కాపు నేతలు బండ్ల లక్ష్మీపతి, ఎం.రామగోపి, తిరుమలశెట్టి రవిశంకర్, దేవూరు గుణశేఖర్, రంగూన్ శంకర కరుణానిధి, పొనగంట భాస్కర్ కోరారు. వారు శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కొంతమంది ఎన్నికల్లో ఓట్లు పొందేందుకు బలిజలు, యాదవుల మధ్య సఖ్యతను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇప్పటికైనా కులాల మధ్య రెచ్చే గొట్టే విమర్శలు మానుకోవాలని కోరారు.

ధర్మరాజుల ఆలయంలో ఎంపీపీ మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు



పూజల్లో ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, గుండ్రాజు శివశంకర్ రాజు

తిరుపతి మంగళం: మంగళం గ్రామంలోని ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రెండు రోజులుగా ధర్మరాజుల ఆలయంలో విశేష పూజలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ మోహిత్ రెడ్డి అక్కడికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ పంచాయతీ అధ్యక్షులు గుండ్రాజు శివశంకరరాజు, గుండ్రాజు వంశీ, గణేష్, యువరాజ్, దయా, గిరీష్ ఉన్నారు.